పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 93. అజ్ జుహా సూరా పరిచయం

మక్కాలో అవతరించింది. ఇందులో 11 ఆయత్‌లు, ఒక రుకూ ఉన్నాయి.

ఈ సూరా అవతరించే సమయంలో దైవప్రవక్త (స) తిరస్కారులచే హింసా దౌర్జన్యాలను, కఠిన పరీక్షలను ఎదుర్కొంటున్నారు. విజయం పొందే సూచనలు ఏవీ కానరావడం లేదు. అటువంటి పరిస్థితులలో అల్లాహ్ సూరతుజ్జుహాను అవతరింపజేశాడు. ఇందులో దైవప్రవక్త (స)ను ఓదార్చడం జరిగింది. దైవప్రవక్తా! రాత్రి తర్వాత పగలు వచ్చినట్లే కష్టాల తర్వాత సుఖం లభిస్తుంది. రాత్రి కొద్దికాలం ఉంటుంది. ఆ తర్వాత పగలు తప్పక వస్తుంది. అదేవిధంగా జీవితంలో కష్టాలు కూడా కొన్ని దినాల వరకే. ఆ తరువాత విజయవంతమైన కాలం తప్పక రాగలదు.

## 93. అజ్ జుహా

**ఆయత్‌లు : 11** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) ఉజ్వలమయిన పగలు సాక్షి!

(2) మరియు రాత్రి సమయంలోని చీకటి సాక్షిగా అది వ్యాపించినప్పుడు

(3) ఓ ముహమ్మద్! (స) నీ ప్రభువు నిన్ను విడిచి పెట్టనూ లేదు. నీ పట్ల అయిష్టపడటమూ లేదు.
(4) నిశ్చయంగా నీకు తర్వాతి కాలం పూర్వకాలం కన్నా ఉత్తమంగా ఉంటుంది.

(5) అతి త్వరలో నీ ప్రభువు నీకు పరమానందం కలిగేవిధంగా అనుగ్రహిస్తాడు.

(6) ఆయన నిన్ను అనాథగా చూసి తోడ్పడలేదా? (నిశ్చయంగా ఆశ్రయం కల్పించాడు)

(7) నీవు సత్యాన్వేషణలో విచారంగా ఉండటం చూసి సన్మార్గం చూపాడు. (వహీని అవతరింపజేసి)
(8) నిన్ను పేదరికంలో చూసి ధనవంతుడ్ని చేశాడు.
(9) కాబట్టి నీవు అనాథపై కాఠిన్యం చూపకు.

آيَاتُهَا 11 — 93 سُورَةُ الضُّحَىٰ مَكِّيَّةٌ — رُكُوعُهَا 1

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالضُّحٰى ﴿1﴾

وَالَّيْلِ اِذَا سَجٰى ﴿2﴾

مَا وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلٰى ﴿3﴾

وَلَلْاٰخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْاُوْلٰى ﴿4﴾

وَلَسَوْفَ يُعْطِيْكَ رَبُّكَ فَتَرْضٰى ﴿5﴾

اَلَمْ يَجِدْكَ يَتِيْمًا فَاٰوٰى ﴿6﴾

وَوَجَدَكَ ضَآلًّا فَهَدٰى ﴿7﴾

وَوَجَدَكَ عَآئِلًا فَاَغْنٰى ﴿8﴾

فَاَمَّا الْيَتِيْمَ فَلَا تَقْهَرْ ﴿9﴾

| | |
|---|---|
| (10) అడిగే (యాచించే) వానిని కసురుకోవద్దు.<br>(11) నీ ప్రభువు వరాలను చాటుతూ వుండు. | وَأَمَّا السَّآئِلَ فَلَا تَنْهَرْ ﴿10﴾<br>وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ﴿11﴾ |

1 11 18

1 – 11 వాక్యాలు

ఈ ఆయత్‌లలో అల్లాహ్, ప్రవక్తకు ఉపశమనం కలిగిస్తూ అంటున్నాడు, ఓ ముహమ్మద్ (స)! మేము నిన్ను విడిచిపెట్టామన్న నీ పట్ల అయిష్టపడ్డామన్న కలత ఎందుకు కలిగింది? మేము నీపై నిరంతరం మెహర్బానీ చేస్తూ వచ్చాము. నీవు అనాథగా ఉన్నపుడు నీ పోషణకు చక్కని ఏర్పాట్లు చేశాము. నీకు ధర్మం, విశ్వాసం తెలియకపోయినప్పుడు వహీ ద్వారా విశ్వాస మార్గాన్ని చూపాము. నీవు పేదవాడిగా ఉంటే నిన్ను ధనవంతుణ్ని చేశాము. నీవు మా అనుగ్రహ పూరిత దృష్టిలో ఉన్నావని మాకు ఆప్తుడవని, ప్రియమయిన వాడవని భవిష్యత్తులో కూడ మా దయ, కారుణ్యం నీపై కురుస్తూ ఉండగలదు అని ఈ మాటల ద్వారా తెలుస్తోంది. నీవు ఎంతమాత్రం విచారపడవద్దు. కష్టాలు కొద్దికాలం వరకే, అవి అతి త్వరగా దూరం కాగలవు.

చివరలో నీపై వ్యవహారణగా మంచిగా జరుగుతున్నట్లుగానే నీవు కూడ మా దాసుల పట్ల, ప్రత్యేకించి అనాథలు, నిరుపేదల పట్ల సద్వ్యవహారణ చెయ్యి.